1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల పోలీసు స్టేషన్‌ను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో మైనారిటీ గురుకులలో పాఠశాలలో, కళాశాలలో 2024 - 25 సంవత్సరానికి గాను ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి టి, దయానంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో 75 శాతం ముస్లింలకు, 64 శాతం క్రిస్టియన్లకు, 7 శాతం జైన్, పార్సి, బౌద్ధా, సిక్కు తదితరులకు నాలుగు శాతం చొప్పున కేటాయించనున్నట్లు తెలిపారు. 25 శాతం నాన్ మైనారిటీ లైన ఎస్సీ 6, ఎస్టీ 4, బిసి 12, ఓసి 3 శాతం చొప్పున వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. మిగిలిన సీట్లు బ్యాక్‌లాగ్ ఖాళీలను మైనారిటీ విద్యార్థులకు మాత్రమే ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఐదవ తరగతి, ఇంటర్‌లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9912244005, హెల్ప్ లైన్ నెంబర్ 040-23437909. నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

రైతులు నాణ్యమైన పసుపును పండించాలి

- గిట్టుబాటు ధర కల్పించేందుకు ట్రేడర్స్ సంసిద్ధంగా ఉండాలి : ఎంపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పసుపు రైతుల కు గిట్టుబాటు ధర కల్పించేందుకు డీలర్లు, కొనుగోలుదారులు సంసిద్ధంగా ఉండాలని ఎంపీ అరవింద్ సూచించారు. అదే విధంగా రైతులు కూడా పంటను కృత్రిమంగా కాకుండా నాణ్యమైన పంట పండించే విధంగా మందుల వాడకం తగ్గించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో సోమవారం నిజామాబాద్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో పసుపు ట్రేడర్స్, అమ్మకం కొను గోలుదారులతో ఎంపీ ధర్మపురి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పసుపు రైతులు పసు పుని పూర్తిగా ఎండబెట్టిన తర్వాతనే మార్కెట్ యార్డ్ కి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లాకు పసుపు బోర్డు తేవడం తన అదృష్టంగా భావిస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పసుపు పండించే రైతన్నలకు గతంలో కంటే ఈ సంవత్సరం నుండి గిట్టు బాటు ధర సుమా రు రూ14 వేల వరకు ధర రావడం హర్షిం చదగ్గ విషయ మన్నారు.కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మార్కెట్ యార్డ్ కార్యదర్శి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు లాబిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, కోశాధికారిగోపాల్ రమేష్, బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, శ్రద్ధానంద్ గంజ్ లోని ట్రేడర్లు,కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థలో దోపిడీ

- దానికి విరుగుడు సోషలిస్టు వ్యవస్థ అని నిరూపించిన వ్యక్తి లెనిన్
- సెమినార్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్
- కులమతాల రాజకీయాలను తిప్పి కొట్టాలని పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

'వివిధ దశలలో మారుతూ పెట్టుబడిదారీ వ్యవస్థకు రూపాంతరం చెందిన తర్వాత సమాజాభివృద్ధికి పెట్టుబడిదారీ వ్యవస్థ కారణమని పెట్టుబడిదారులు ప్రచారం చేస్తున్నారు. పెట్టుబడిదారు వ్యవస్థలో ప్రజలు తీవ్రమైనటువంటి దోపిడీకి వివక్షతకు గురవుతారని, దోపిడీ లేని సమసమాజ నిర్మాణం ద్వారా మాత్రమే ప్రజలందరూ సుఖ సంతోషాలతో


హాజరైన నాయకులు, కార్యకర్తలు



సెమినార్‌లో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

ఉంటారని కారల్ మార్క్స్ సిద్ధాంతం రూపొందించారని, దాన్ని అనుసరించటానికి లెనిన్ రష్యాలో సోషలిస్టు వ్యవస్థను నిర్మించి కమ్యూనిజం ద్వారా మాత్రమే ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని నిరూపించారని' సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు విరుగుడు సోషలిస్టు వ్యవస్థ అని నిరూపించిన వ్యక్తి లెనిన్ అని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం లెనిన్ శత వర్ధంతి కార్యక్రమంలో భాగంగా 'కమ్యూనిజం-నేటి సమకాలీన పరిస్థితులు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగించారు. సోషలిస్టు వ్యవస్థ ద్వారానే వ్యత్యాసాలు, తారతమ్యాలు లేని సమ సమాజం ఏర్పడుతుందని వివక్షత అంటరానితనం కులము మతము అనే బేధాలు లేకుండా ధనికుడు పేదవాడు అనే వర్గ విభేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించే పరిస్థితులు వస్తాయని లెనిన్ నిరూపించారని తెలిపారు. అటువంటి సమాజం నిర్మాణం కోసం, దోపిడీ లేని, వివక్షత లేని, అసమానతలు లేని సమాజం కోసం పాటుపడాల్సిన అవసరం నేటి పరిస్థితుల్లో మరింత ఆవశ్యకత ఉందని అన్నారు. భారతదేశంలో కుల మతాల పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం పాలకులు ప్రయత్నిస్తున్నారని వీటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కార్యదర్శి సిరుపలింగం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై గంగాధర్ నన్నే సాబ్, సుజాత, కొండగంగాధర్, పెద్ది సూరి, అనిల్ తదితరులతోపాటు నగర కమిటీ సభ్యులు కటారి రాములు, డి కృష్ణ, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులతో మందబుద్ధి, రక్తహీనత

- నివారణ మాత్రలు 19 ఏండ్ల లోపువారందరికీ పంపిణీ చేయాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

01 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించా రు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 12 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 19 వ తేదీన అందజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్-ఒంగోలు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-బోధన్


బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బోదన్ బస్టాండ్ నుంచి ఒంగోలుకు వెళ్లే బస్సును ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. అంతకు బస్టాండ్‌ను పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో ఇంకా ఏదైన సమస్యలు ఉన్నాయా అంటు ప్రయాణికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సాలూర మండలంలో విద్యార్థులు బస్సు కోసం చేసిన నిరసనపై విద్యార్థులను మీ సమస్య ఏంటని అడిగి తెలుసుకున్నారు. త్వరలో మరిన్ని బస్సులు వస్తాయని అప్పుడు ఎలాంటి సమస్య ఉండదని ప్రయాణికులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎం జాన్ రెడ్డి, డిప్యూటి ఆర్ఎం సరస్వతి, ఆర్డీఓ రాజాగౌడ్, డీఎం శ్రీనివాస్, కౌన్సిలర్ శరత్ రెడ్డి, తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకా గడీల పాలనే



ధర్నాలో మాట్లాడుతున్న వెంకట్‌రాములు

- ప్రగతిభవన్ వద్ద కంచెలు తొలగినా.. కలెక్టరేట్‌లో తొలగలే
- కాంగ్రెస్ ప్రజాపాలన అమల్లో లేదు
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు ధ్వజం
- పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ర్యాలీ, ధర్నా

నవతెలంగాణ-కామారెడ్డి


కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న ప్రజలు, నాయకులు

నూతన ముఖ్యమంత్రి చెప్పినట్టుగా ప్రజా పాలన లేదనీ, కామారెడ్డిలో ఇంకా గడీల పాలన వారసత్వం కొనసాగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి, పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని రైతులతో, ప్రజలతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి మాట్లాడారు. నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని అభినందనలు తెలుపుతున్నామన్నారు. నూతన ముఖ్యమంత్రి చెప్పినట్టుగా గడిల పాలను కాదు మాది ప్రజా పాలన అని ప్రకటించడం జరిగింద న్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రగతి భవనం వద్ద గల కంచెలను తొలగించినప్పటికీ దానికి భిన్నంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఇక్కడున్న ఉన్నతాధికారులు పోలీసులు కంచెలు వేసి ప్రజావాణికి వచ్చిన ప్రజలను కలెక్టర్‌ను కలవనివ్వ కుండా, ప్రజా సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. తాను వ్యక్తిగతంగా ఈ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్‌కు ఫోన్ ద్వారా విషయాన్ని వివరించినట్టు తెలిపారు. పదేళ్ల గడీల పరిపాలన కొనసాగిందని దాని ద్వారా సమస్యలు పరిష్కారం కాకుండా చెత్త కుప్పలుగా మిగిలిపోయా అన్నారు. పాత ప్రభుత్వాన్ని విస్మరించి ఈ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని, ఈ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ భిక్కనూర్ మండలం, జంగంపల్లిలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు. మాచారెడ్డి మండలంలో పోడు భూములకు హక్కు పత్రాలు కేటాయించాలన్నారు. వీటన్నిటిమీద జిల్లా కలెక్టర్ ఏవో కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్, జిల్లా నాయకులు సుధాకర్, మధు, దర్శన్, పేరం నర్సవ, చంద్రకళ, జయలక్ష్మి, ఫర్హానా, రాధా తదితరులు పాల్గొన్నారు.

నివేదికలు లేకుండా సమావేశానికి ఎందుకొచ్చారు..?


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు

నవతెలంగాణ-జుక్కల్

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం

నివేదికలు లేకుండా సమావేశానికి ఎలా హాజరు అయ్యారని ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు పలువురి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి యశోద అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారిగా గ్రామాల నిర్వహిస్తున్న పనుల వివిరాలను శాఖల వారిగా నిర్వహించారు. కొన్ని శాఖల వారు నివేదికలు ఇవ్వకపోవడంతో మండల విద్యాశాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పైన వెరేచోటికి, ఇతర మండలాలకు పంపుతున్నారని సభ్యులు ప్రశ్నించగా ఏంఈవో రాములు నాయక్‌ను వివరణ కోరారు. సరియైన సమాదానం చెప్పక పోవడమే కాకా నివేదిక ఇవ్వక పోయిన అధికారుల పైన మేమో జారీ చేయాలని, శాఖ పరమైన చర్యలు చేరట్టాలని ఎమ్మెల్యే.. ఎంపిడివో నరేష్‌కు ఆదేశించారు.

విద్యుత్‌శాఖ ఏఈ నివేదిక ఇవ్వక పోగా ప్రోగ్రాంలో సమస్యల పరిష్కారంపైన జవాబు చెప్పక పోవడం తాను కొత్తగా వచ్చానని ఏఈ ఎమ్మెలేకు తెలిపారు. జుక్కల్ నుంచి బీదర్‌కు బస్సు నడపాలని సభ్యులు ఎమ్మెలేను కోరారు. సెంట్రల్ లైటింగ్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలను పరిష్కరిస్తానని సభకు ఎమ్మెలే హామీ ఇచ్చారు. విధుల పట్ల నిర్లక్ష్యం, సమయపాలన పాటించని అధికారులకు వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకులతో మాట్లాడుతానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉమాకాంత్, జడ్పిటిసి లక్ష్మీబాయి, ఎంపిడివో నరేష్, తహసీల్దార్ గంగాసాగర్, ఆర్ఐ రామ్ పటేల్, ఎంపివో యాదగిరి, విండో చైర్మన్ శివానంద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-కామారెడ్డి


వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యారం గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ సుమారు రూ.7000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉందని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా రావాల్సిన రీయింబర్స్‌మెంట్ రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేద, మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల మీదనే ఆధారపడి చదువుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న చార్జీలను విడుదల చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అగ్రికల్చర్ యూనివర్సిటీలో హైకోర్టు నిర్మాణం కోసం భూమిని కేటాయిస్తూ జీవో నెంబర్ 55 ఇవ్వడం సరి అయింది కాదని వెంటనే ఆ జీవోను వెనక్కి తీసుకొని హైకోర్టు నిర్మాణాన్ని వేరే ప్రాంతాల్లోకి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండి సమీర్, జి. నగేష్, కే.సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్‌తో డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న డీఐఈవో రాఘురాజ్

ఫిబ్రవరి ఒకటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్ విద్యార్థి రఘురాజ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(ఖిల్లా) కళాశాలలో ప్రభుత్వ, అన్ని రెసిడెన్షియల్ కళాశాలల, ప్రైవేటు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మొత్తం జనరల్ విద్యార్థులకు 55 పరీక్ష కేంద్రాలలో, ఒకేషనల్ విద్యార్థులకు 20 పరీక్ష కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడానికి ప్రయోగశాలలు సిద్ధం అయ్యాయని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం నుండి అన్ని కళాశాలలకు పంపనున్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని జనరల్ రెండవ సంవత్సరం విద్యార్థులకు, ఒకేషనల్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలను నిర్వహించేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలను ఆన్ లైన్ లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు పరీక్షల నిర్వహణ ఎగ్జామినర్లకు కోడ్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఆ కోడ్ ఆధారంగా ప్రశ్న పత్రాలను పరీక్షకు ముందు డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. జనరల్ విద్యార్థులు మొత్తం 17,950 మంది, ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరం 2,397 మంది రెండవ సంవత్సరం విద్యర్థులు1,991 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజియుద్దిన్ అస్లాం, దేవరాం కూడా ప్రయోగ పరీక్ష నిర్వహణపై ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లకు సూచనలు, సలహాలు, నిర్వహణ, ప్రయోగ పరీక్షల ప్రక్రియను వివరించారు.ఈ సమావేశంలో ప్రభుత్వం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నరసయ్య, బాలుర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

జహీరాబాద్ సీటు కైవసం చేసుకోవాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-పిట్లం



సమావేశంలో మాట్లాడుతున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికలలో అయిందేదో అయిందని కానీ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవార్గన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీలకు దిమ్మదిరిగేటట్లు గెలిపించుకోవాలని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అత్యల్ప ఓట్లతో ఓడిన నియోజకవర్గం జుక్కల్ అని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తదానంతరం స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని అందులోనూ బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. తిరిగి ఎన్నికలు వస్తే జుక్కల్ నియోజకవర్గంలో 50వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మంచి నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అభిప్రాయం వ్యక్తపరిచారు. నియోజకవర్గ అభివృద్ధికిగాను హన్మంత్ షిండే కోట్లాది రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గమును అద్దంలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయనకు అన్ని విధాల అండగా ఉంటానని అభయమిచ్చారు.

రానున్న ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలి

రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో యావత్తు దేశం ఆశ్చర్యపోయిందన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు, మహిళా సంక్షేమమే కాకుండా హరితహారంలో భాగంగా చెట్ల పెంపకం లాంటి ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టినా తిరిగి అధికారంలోకి రాకపోవడంపై మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 80 నుంచి 90 గ్రామాలలో ఇది రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పిట్లంలో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, బిచ్కుందలో 100 పడకల భవన నిర్మాణం, నిజాంసాగర్‌లో నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.476కోట్లతో పనులు జరుగుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో పార్లమెంటు నియోజకవర్గ, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామం నుంచి ఇతర పార్టీలపై కేవలం 10 ఓట్ల మెజార్టీ సాధించినట్లయితే గెలుపు తమదేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బీబీపాటిల్, జడ్పీ మాజీ చైర్మన్ దఫెదర్ రాజు, నియోజకవర్గస్థాయి జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్‌లు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఇద్దరు ఎంపిక

నవతెలంగాణ-సదాశివనగర్



స్టాఫ్ నర్స్ పోస్టుల తుది ఫలితాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ విడుదల చేసింది. ఆదివారం విడుదల చేసిన జాబితాలో సదాశివనగర్ మండలం సజ్జానాయక్ తండాకు చెందిన బానోత్ జ్యోతిరాం, రాథోడ్ మోహన్ ఎంపికైనట్టు గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన యువకులు నర్సింగ్ ఆఫీసర్ ఉద్యగానికి ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

నవతెలంగాణ
నిజామాబాద్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ఫుట్‌బాల్ పోటీల్లో మెరిసిన విజయ్ విద్యార్థినులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఖేలో ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిజామాబాద్ విమెన్స్ కాలేజీలో ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో కేర్ ఫుట్‌బాల్ అకాడమీ తరఫున విజయ్ హైస్కూల్ చిన్నారులు సిహెచ్. జాహ్నవి, జె.మధుశ్రీ (8వ తరగతి), సీహెచ్. హరిణి (7వ తరగతి) ఆడిన జట్టుకు వెండిపతకం లభించింది, సిహెచ్.జాహ్నవి బెస్ట్ స్ట్రైకర్ ఆఫ్ టవర్నమెంట్‌గా నిలిచిందని తెలిపారు. గెలిచిన విద్యార్థులను విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ వ్యవస్థాపకులు

ఉత్తమ అధికారికి ఘన సన్మానం

నవ తెలంగాణ - బాల్కొండ

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మండల సెక్టోరియల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన బాల్కొండ ఎంపీడీవో సంతోష్ కుమార్ బెస్ట్ సెక్టోరియల్ ఆఫీసర్ ఎలక్షన్ డ్యూటీ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీవో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎన్ఆర్ ఈజిఎస్ సిబ్బంది, ఎంపిడిఓ సంతోష్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ ఇందిరా, టిఏ ధనుంజయ్ , రవీందర్, ఏసిఓ రమ, ఫీల్డ్ అసిస్టెంట్ లు అనిల్, కిషోర్, లక్ష్మి, రాజనర్సయ్య, సురేష్, రాజేందర్, గంగాధర్ పాల్గొన్నారు.


అధికారిని సన్మానిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- సీపీ కల్మేశ్వర్
- సిబ్బందికి వార్షిక మొబైలేషన్ శిక్షణ


మాట్లాడుతున్న సీపీ కల్మేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బందికి వార్షిక మొబైలేజేషన్ - 2024 శిక్షణ ప్రారంభ కార్యక్రమం సోమవారం నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్ హాజరై మాట్లాడారు. 29-01-2024 నుండి 10-02- 2024 వరకు వార్షిక మొబైలేజేషన్-2024 శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఫిజికల్ ఎక్సర్సైజ్, యోగా, స్క్వాడ్ డ్రిల్, ఆమ్స్ డ్రిల్ , ప్లాటూన్ డ్రిల్, లాఠీ డ్రిల్, విఐపి ఎస్కార్ట్స్, మాబ్ ఆపరేషన్ డ్రిల్, బిడి టీం పై అవగాహన ఆయుధాలపై అవగాహన, ఫైరింగ్ ప్రాక్టీస్, హెచ్ఆర్ఎమ్ఎస్, సెర్మోనియల్ డ్రిల్, మొదలగు వాటి పట్ల తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతి రోజు సాయంత్రం స్పోర్ట్స్ నిర్వహిస్తారని, సిబ్బందికి ఎల్లప్పుడు ఫిజికల్ ఫిట్‌నెస్ ఉన్నప్పుడే చక్కగావిధులు నిర్వహిస్తారని అన్నారు. సిబ్బంది తమ ఆరోగ్యం బాగుండడానికి శుభ్రమైన ఆహారం సరియైన సమయంలో తీసుకోవాలని, సిబ్బంది ఎల్లప్పుడు పాజిటివ్‌గా ఆలోచించాలని, ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. తమ జీవన విధానంలో ఎప్పటి కప్పుడు మార్పుదిశగా ప్రయాణించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు డిసిపి (ఎఆర్) గిరిరాజు, ప్రొబేషనరి ఐపియస్, బి. చైతన్య రెడ్డి, హెూమ్ గార్డ్సు ఏసిపి పి. అరుణ్ కుమార్ రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ శ్రీపాల్, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, ఆర్.ఎస్.ఐ లు, ఎ. ఆర్. ఎస్. ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

గ్రామీణ క్షేత్ర పర్యటన



క్షేత్రపర్యటనలో పాల్గొన్న సంస్థ సభ్యులు, విద్యార్థులు

నవతెలంగాణ - బోధన్

ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 3 రోజులుగా సాలూర మండలంలోని పలు గ్రామాలలో సంస్థ అధ్యక్షులు సునీల సింగాడే సహకారంతో మండలంలో క్షేత్ర పర్యటన, రూరల్ డెవలప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రారంభోత్సవం చేయడంతో ఆయనతో పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను తెలుసుకుని సంస్థ సభ్యులను అభినందించారు. సాలూర గ్రామంలోని హైస్కూల్లో 9 ,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కెరీర్ గైడెన్స్ బుక్స్ అందించి వారికి అవగాహన కల్పించారు. అలాగే హున్స గ్రామంలో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ పండిస్తున్న పంటలను వాటి యొక్క దిగుబడి, సేంద్రియ వ్యవసాయం గురించి అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాలూర గ్రామ రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామంలో పండిస్తున్న పంటలు వాటి యొక్క దిగుబడి గురించి అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు వివరించి వాటి యొక్క లాభాలపై రైతులకు వివరించారు. మూడు రోజుల రూరల్ డెవలప్‌మెంట్ క్యాంపు విజయవంతం కావడంతో భవిష్యత్తులో ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో వచ్చి మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి ఆనంద్, ప్రసాద్, రజిత, భాగ్యశ్రీ, కార్యదర్శి సోహెల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సమస్యలు తీర్చాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

గంగస్థాన్ ఫేజ్-2లోని మౌలిక సమస్యలు తీర్చాలని కోరుతూ గంగస్థాన్ ఫేజ్-2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యేను సన్మానించిన సభ్యులు అనంతరం వినతిపత్రం అందజేశారు. కాలనీలో ప్రధానమైన రోడ్లు, డ్రైనేజీ సిస్టమ్ తో పాటు తాగునీటి సమస్యలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, సురేష్, కార్యదర్శి హన్మంత్ రెడ్డి, ఆర్విపి ప్రసాద్, రమేష్, కోటగిరి శ్రీనివాస్, రవీందర్ నాయక్, డిజి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ 2024 డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పోతంగల్

తహసీల్దార్ రమేష్, పోతంగల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సాయిలు, జడ్‌పీహెచ్‌ఎస్ పోతంగల్ ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు విమల పీఆర్‌టీయూ 2024 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ పోతంగల్ మండల అధ్యక్షులు సూదం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కిరణ్ బాబు, రాష్ట్ర బాధ్యులు అబ్దుల్ ఖాదర్, నాగ్ నాథ్, మండల బాధ్యులు ఉదయ్ చందర్, ఉపాధ్యాయులు రామా రావు, హత్రఫోద్దీన్, రవీంద్ర బాబు, అజయ్ పాల్గొన్నారు.


డైరీ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, పీఆర్‌టీయూ నాయకులు

అక్రమకట్టడాలను ఆపేదెవరు?

- పంచాయతీ నోటీసులు ఇచ్చిన మారని తీరు
- మండల కేంద్రంలో యథేచ్ఛగా నిర్మాణాలు
- కల్వర్టులను మొరంతో కమ్మేసిన వైనం

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలో ఓపక్క రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటం, రోడ్డుకు సమీపంలోని ఇండ్లకు కూలగొట్టుతున్న సంఘటనలు చూస్తూ మరికొందరు అనుమతులు లేకుండా యథేచ్ఛగా గృహనిర్మాణాలు చేపట్టుతున్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారికి పక్కనే నిర్మాణం జరుగుతుంది. రోడ్డుకు రెండడుగులు కనీసం వదలకుండా పక్కనే బోరు వేసి మరీ నిర్మాణ పనులు జరగటంపై గ్రామస్తులు అధికారులపై మండిపడుతున్నారు. పెరుగుతున్న గ్రామంలో విశాలమైన రోడ్ల వసతి ఎంతైనా ఉన్నప్పటికీ కొందరు అవేమి తమకు పట్టవనే ధోరణిలో కట్టడాలు కొనసాగించడం పై ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ పాలకవర్గం దృష్టికి వెళ్లగా అనుమతి లేని కట్టడాలను నిలిపివేయాలని, పంచా యతీ ద్వారా సదరు ఇంటినిర్మాణ యజమానికి నోటీసులు జారీ చేసినప్పటికీ ఆయనకు కనీసం చీమ కుట్టినట్లు లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే బోరు వేయడం మరింత దారుణ మని విమర్శలు వినిపిస్తున్నాయి. దీన్ని అదునుగా తీసుకొని పక్కనే ఉన్న మరికొందరు కల్వర్టునే మింగేశారు. యథేచ్ఛగా కల్వర్టునే మొరంతో వేసి ప్లాటుగా చదునుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. మండలకేంద్రంలో ఇంత అక్రమాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం అర్థమేమిటో అంటు కొందరు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏదేమైనప్పటికీ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ కట్టడాలపై కొరడా ఝళిపించాలని కోరుతున్నారు.


కొనసాగుతున్న నిర్మాణం


మూసేసిన కల్వర్టు

రైతు బంధు డబ్బులు ఇంకా రాలే

- వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -మోపాల్

మండలంలో గల రైతు వేదికలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లతా కన్నీరామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు సభ్యులు రైతుబంధు డబ్బులు ఇంకా పడటం లేదని ఇప్పటికే నాట్లు ముగిసి దాదాపు నెల 15 సమయం గడిచినా కూడా వారికి పడకపోవడం బాధాకరమని అగ్రికల్చర్ ఆఫీసర్‌ను వివరణ కోరారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఆఫీసర్ రవీందర్ స్పందిస్తూ ఇప్పటికే దాదాపు రెండున్నర ఎకరాలు ఉన్నవారికి రైతుబంధు డబ్బులు జమ అయ్యాయని, అతి కొద్ది రోజుల్లో మిగతా రైతులందరికీ కూడా ఖచ్చితంగా డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంపై సభ్యులు పెద్ద మొత్తంలో తమ నిరసన గలన్ని తెలుపుతూ ఇప్పటికే చాలా చోట్ల తమ సొంత డబ్బులతో మన ఊరు మనబడిలో పాఠశాలలు నిర్మించామని, ఇప్పటి కూడా తమకు డబ్బులు జమకాలేదని,అప్పులు తెచ్చి మరి పనులు చేసినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. ఇలా అయితే ప్రభుత్వ పనులను చేయడానికి కూడా ఎవరు ముందుకు రారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ప్రభుత్వంలో పెట్టిన కొన్ని పంచాయతీరాజ్ నిధు లను క్యాన్సల్ చేయడం కూడా తమకు నిరాశ గురి చేసిందని వారు వాపోయారు. గ్రామాల్లో కొత్త ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి కూడా పర్మిషన్లు రాక గ్రామ ప్రజలు తమల్ని నిలదీస్తున్నారని, తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని ఏఈ దృష్టికి కూడా తీసుకొచ్చామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఏఈ స్రవంతి మాట్లాడుతూ.. అతి త్వరలో ఆ సమస్యలకు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని ఆమె హామీనిచ్చారు. సర్పంచు లు పదవి కాలం ఫిబ్రవరి 2 తో ముగియడంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లను ఎంపీపీ లతా కన్నీరాం, జెడ్పిటిసి కమల నరేష్, ఎంపీడీవో లింగం నాయక్, ఎంపీఓ ఇక్బాల్ వారందరినీ సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచు ఫోరం మండల అధ్యక్షులు ఇందూరు సిద్ధార్థ మాట్లాడుతూ సర్పంచ్ పదవిని అత్యుత్తమైన పదవి అని, దేశానికి రాష్ట్రపతి ప్రథమ పౌరుడైతే గ్రామానికి సర్పంచ్ ప్రథమ పౌరుడని అన్నారు. రాజకీయ బిక్ష పెట్టింది మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అని, ఆయన తోడ్పాటుతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మర్చిపోలేని అన్నారు. ఎఈఓ చక్రపాణి మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో ఉన్న ఏకైక ప్రభుత్వ బిల్డింగ్ రైతు వేదిక ఒకటి అని కానీ దానికి ఇప్పటికే 25 వేల వరకు కరెంట్ బిల్లు బాకీ ఉందని, తమ రైతు వేదికని హ్యాండ్ ఓవర్ చేసినప్పుడే దాదాపు పదిహేను వేలు కరెంట్ బిల్లు తమకు ఇచ్చారని అన్నారు. అది పెరిగి పెరిగి 25 వేలకు దాటిందని మరి ఇక్కడ మెయింటెనెన్స్ కూడా తన జీతం డబ్బులు నుంచి ఖర్చు పెడుతున్నానని ఇప్పటికైనా ఎంపీపీ దీనిని మండల పరిషత్ కంట్రోల్లో తీసుకుని దీని బాగోగులు చూడాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి వెటర్నరీ డాక్టర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సంబంధించిన వారు హాజరు కాలేదు. మండలంలో కల్తీకల్లు వినియోగం ఎక్కువగా ఉందని, సర్వసభ్య సమావేశానికి ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు హాజరుకాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి కమల నరేష్, ఎంపీడీవో లింగం నాయక్, ఎంపీఓ ఇక్బాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ బాబా శ్రీనివాస్, ఇరిగేషన్ ఎఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎఈ వినయ్, ఏపీఎం మోహన్, సూపరింటెండెంట్ ప్రదీప్, ఆర్అండ్‌బి ఎఈ, సర్పంచులు, రవి ముత్యం రెడ్డి, భరత్, సాయిరెడ్డి, కోల గంగాధర్ శ్రవణ్, లతా భూషణ్, ఎంపీటీసీలు సంగ్యా నాయక్ , రమేష్, ముత్తెన్న, రఘు, తదితరులు పాల్గొన్నారు.


సర్పంచులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కేటీఆర్‌కు మతి భ్రమించింది : టీవీయూవీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేటీఆర్‌కు మతి భ్రమించిందని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను పదేళ్ల మర్చిపోయి రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసిన కేసిఆర్ కుటుంబం నేడు అధికారం కోల్పోయేసరికి ఆగం ఆగం అయ్యి అరుస్తున్న తీరును చూసి తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారని తెలిపారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారులను రాష్ట్రం ఏర్పడాక అవమానించి అణిచివేసిన చరిత్ర కేసిఆర్ కుటుంబానిదని అన్నారు. ఎన్నికల్లో ఘోరంగా ప్రజలు ఓడించిన బుద్ధి మారలే దని పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రో" కోదండరాం నియమకం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారులను ప్రజా ప్రభుత్వం గౌరవిస్తుంటే బిఆర్ఎస్ నాయ కులు కేటీఆర్ అధికారం కోల్పోవడంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నరాని అన్నారు. తెలంగాణ పేరును తన పార్టీ నుండి తొలగించుకుని దేశ్ కీ నేత కేసిఆర్ అని ప్రగల్భలు పలికి తెలంగాణ సంపదతో ఇతర రాష్ట్రాలకు రాజకీయ యాత్రలు చేసి దుబారా చేసిన వాళ్ళు నేడు తెలంగాణ అని కల వరం చెందుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నరని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడో దూరం అయ్యారని, ప్రజలు ఎన్ని కల్లో ఓడించిన తరువాత కేటీఆర్‌కు తెలంగాణ గుర్తుకు వచ్చిందని ఆరోపించారు. కేటీఆర్ తీరు మార్చుకొక పోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం అని జోస్యం చెప్పారు.

ప్రజావాణికి 61 ఫిర్యాదులు


వినతిపత్రం అందజేస్తున్న ఫిర్యాదుదారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 15 ఏండ్లు అధికారంలో ఉంటుంది

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ రానున్న 15 సంవత్సరాలు అధికారంలో ఉండడం ఖాయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సోమవారం అన్నారు. మండలంలోని కలిగోట్ గ్రామంలో పుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం కలిగోట్ గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పార్టీ కాబట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను విడతలవారీగా అన్ని పరిష్కరిస్తామని, కాంగ్రెస్ అభయ హస్తం ద్వారా అప్లై చేసుకున్న లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటామని తెలిపారు. ఈ గ్రామం ఎలక్షన్లో 340 లీడ్ ఓటింగ్ ఇచ్చిందని అన్నారు. గ్రామంలో సిసి రోడ్స్‌కు 15 లక్షల రూపాయలు తొందర్లో ఇచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. హైస్కూల్లో ముగ్గురు ఉపాధ్యాయుల కొరత ఉందని వీడీసీ తెలియజేయగా ఎమ్మెల్యే స్పందించి త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ పడబోతుంది. అందులోంచి ముగ్గురు ఉపాధ్యాయులను కలిగోట గ్రామ హైస్కూల్‌కు అరేంజ్ చేస్తామని అన్నారు. గ్రామానికి బస్సు సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. మండలంలో 133 కె.వి సబ్ స్టేషన్‌కి ప్రపోజల్ పెడతామని తెలిపారు. శివాలయంలో కళ్యాణమండపం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో పలు గ్రామాలలో వీడిసి సభ్యుల మీద కేసులు కొట్టేసే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి తో మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, అప్పల రాజన్న,గ్రామ సర్పంచ్ చేతన విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ నాయక రాజు, ఎంపిటిసి జయగిరిధర్ గౌడ్, సీనియర్ నాయకుడు శేఖర్, మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు సొప్పరి వినోద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, కిసాన్ కేత్ అధ్యక్షులు బాలయ్య, విడిసి అధ్యక్షులు తిరుపతి, అర్గుల్ ఎంపిటిసి వనిత, సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

16 తర్ప పద్మశాలీ సంఘం ఎన్నికలు


ఎన్నికైన సంఘం సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గౌతమ బుద్ధ వీధి పద్మశాలి సంఘం తర్ప సంఖ్య 16లో ఎన్నికలు సోమవారం జరిగాయి. 158మంది సభ్యులకు 145 సభ్యులు ఓటు వేసినందుకు తర్ప సభ్యులని ఎన్నికల అధికారులు ఏ రాజేశ్వర్ రావు , బి శ్రీనివాస్, జి సుమలత, జలంధర్ గౌడ్ అభినందించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అవదూత రాములు, ప్రధాన కార్యదర్శిగా సబ్బని రవి కుమార్, కోశాధికారిగా బిల్ల లింబాద్రి, ఉపాధ్యక్షులుగా పెంటి దుర్గాదాస్, వాసం రవీందర్, సూరం రమేష్, సహాయ కార్యదర్శిగా వల్లకాటి ప్రణీత్, బొద్దుల రామకృష్ణ, గంజి రాజు భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అవదూత రాములు ఎన్నికలు నిర్వహించిన అధికారులకి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ గెలుపు అందరి గెలుపు అని, సంఘ సభ్యులని కలుపుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. అలాగే ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

గోసంగి సంఘం నూతన క్యాలెండరు ఆవిష్కరణ

నవతెలంగాణ - సిరికొండ

గోసంగి సంఘం 2024 నూతన క్యాలెండర్ ను సోమవారం నిజామాబా ద్ కలెక్టర్ ఆవిష్కరిం చారు. జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ గోసంగిల సమస్యను కలెక్టర్‌కు వివరించారు. డీఎల్ఎస్‌సీకమిటీ వేసి నిజమైన గోసంగి లకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయన్న, ఉపాధ్యక్షులు మోహన్, బాలయ్య, కోశాధికారి ధర్మపురి, సలహాదారులు, కార్యదర్శి లు, బాలు శంకర్, రామస్వామి, సత్తన్న, నరేష్, కనకయ్య, వెంకటేష్, గంగాధర్, నాగరాజు, మల్లేష్, శ్రీను, ప్రభాకర్, శేషి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్‌కు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్ ప్రశంసాపత్రం అందుకున్నా రు. ఉత్తమ సేవలందిం చినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజా మాబాద్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు చేతుల మీదుగా ప్రశంసపత్రం అందు కున్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రిన్సిపాల్

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ముప్కాల్

మంగళవారంఉదయం 11 గంటలకు ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం ప్రజాపరిషత్ కార్యా లయంలో నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పం చులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల స్థాయి అధికారులు గ్రహించి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు .

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమకొండ



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాల అభివృద్ధి సంక్షేమ, అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శారదా, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు అబ్ర బోయిన రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఏ.బాలకృష్ణ, కామారెడ్డిటౌన్ అధ్యక్షులు జోరీగల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, వార్డు సభ్యులు బొమ్మర శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లడం బాధాకరమైనా.. తప్పదు

- ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి

నవతెలంగాణ- రామారెడ్డి



సన్మానిస్తున్న దృశ్యం

పనిచేసే చోటును, కలిసి పనిచేసిన వారి విడిచి బదిలీపై వెళ్లడం ఉద్యోగులకు బాధాకరమైనా ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం తప్పదని, వెళ్లిన ప్రతి చోట విద్యార్థులకు విద్యాబోధన నేర్పించి ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా చూడాలని ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని స్కూల్ తాండ ప్రభుత్వ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సామల శ్రీనివాస్, జంపాల లక్ష్మీరాజం, నరేష్‌లను పలువురు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సలావత్ లలితా బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపాధ్యాయులు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ అభివృద్ధికి పెద్దపీట

రైతుల మేలు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతరావు

నవతెలంగాణ-మద్నూర్/నిజాంసాగర్

వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రైతు మేలు కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు అన్నారు. మండలంలోని కోడిచర్ల గ్రామంలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల మేలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలతో వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించి అధిక పంట దిగుబడి సాధించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చిన్న ఎక్లార - కోడిచర్ల గ్రామాలకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి కొన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా పనులు పూర్తి కావడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా స్కూల్ బిల్డింగ్ అవసాన దశలో ఉన్నందున త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు మొదలుపెడుతామన్నారు. కమ్యూనిటీ హాల్, ఈద్గ, పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామంలోని రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మంచినీటి ట్యాంక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు రాదాబాయి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సంజు, కోడిచెర గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ కొండగంగాధర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమేష్, దిగంబర్ పటేల్, బాబు పటేల్, ఇతర నాయకులతోపాటు మండల వ్యవసాయ అధికారి రాజు, కోడిచెర క్లస్టర్ ఏఈఓ సంయుక్త క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వ్యవసాయ అధికారుల సన్మానం

రైతు వేదిక భవనం ప్రారంభోత్సవం చేపట్టిన ఎమ్మెల్యేకు మండల వ్యవసాయ అధికారి రాజు, కోడిచెర వ్యవసాయ క్లస్టర్ ఏఈఓ సంయుక్త కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

వైకుంఠధామం ప్రారంభం



వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు

నిజాంసాగర్ : మండల కేంద్రంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని నిరంతరం శ్రామికుడిని అయి నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తా అన్నారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్ష తులం బంగారం కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, వడ్డేపల్లి సర్పంచ్ సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తండాలో నర్సరీ పరిశీలన



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డి పేట మండ లంలోని బెజుగాం చెరువు తండాలో సోమవారం కొనసాగుతున్న పలు రకాల పనులను ఎంపీడీవో రఘు పరిశీలించారు. నర్సరీలో ఏర్పాటు చేస్తున్న పలు రకాల మొక్కల వివరాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తండాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించి ఈజీఎస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.

వొకేషనల్ అవార్డుల ప్రదానం



నవతెలంగాణ-కామారెడ్డి

రోటరీక్లబ్ ఆధ్వర్యం లో వోకేషనల్ అవార్డ్‌ల ప్రదానోత్సవం సోమవారం రోటరీ క్లబ్ ఆడిటోరి యంలో నిర్వహించారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసినటువంటి వ్యక్తులకు ఒకేషనల్ అవార్డు ప్రదానం చేసినట్టు తెలిపారు. అవార్డులు పొందినటువంటి వారిలో వ్యవసాయ రంగం నుంచి లొంక గోపాల్‌రెడ్డి, సామాజిక కార్యకర్త చింతల పోషవ్వ, అటవిశాఖ అధికారి శంకర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.సరిత, ఆర్టీసీ డ్రైవర్ ఎం.పరంధామ్, మహిళ కానిస్టేబుల్, వెంకటలక్ష్మి, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు హంస, క్యాతం వెంకటి సేవలను గుర్తిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ 3150 జిల్లా గవర్నర్ బుసిరెడ్డి శంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు పోలబోయిన సత్యం, కార్యదర్శి పి.రాజనర్సింహారెడ్డి, కోశాధికారి టి.సుధాకర్, సీనియర్ సభ్యులు శ్రీశైలం, డాక్టర్.విజయకుమార్, ధనుంజయ, డాక్టర్.బాలరాజు, నంగునూరి కాశీనాథం, చేపూరి కాశీనాథ్‌రావు, ఐత బాలకిషన్, గంగారెడ్డి అంజన్న, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్‌వాడి గ్రామంలో పది లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం చేపట్టినట్టు సర్పంచ్ గౌళే యాదవ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు.. ఎసిడిఎఫ్ నిధులతో కల్వర్టు పనులు చేపట్టినట్టు, నాణ్యతగా నిర్మాణం చేయాలని సర్పంచ్ గుత్తేదారునికి సూచించారు. కల్వర్టు నిర్మాణంతో వర్ష కాలంలోని సమస్యను శాశ్వత పరిష్కారం జర్గిందని, గ్రామస్తులకు, రైతులకు సుగుమం అవుతుందని పేర్కొన్నారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ-లింగంపేట్

ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్రపటానికి సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. తన తొలి వేతనం కార్యకర్త ఇంటి నిర్మాణానికి వెచ్చించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బుర్ర నారాగౌడ్, ఎల్లమయ్య, కౌడరవి, ప్రసాద్‌గౌడ్, జక్సాని రవి, నగేష్, రాజు, రియాజ్, ప్రదీప్, సాయిరాం, రాముగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



లాడేగాంలో జీపీ భవనం ప్రారంభం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని లాడేగాం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావ్ సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా గ్రామంలో సర్పంచ్ అశ్విని రాజశేఖర్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొదటగా జాతీయ ఉపాధి హామీలో రూ.20లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న జీపీ భవనాన్ని సర్పంచ్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిక గ్రామపంచాయతీ భవనం ఒక కొలమానంగా ఉంటుందని, అందరి సహాయ సహకారాలతో కలిసి గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రోడ్డు పెండింగ్‌లో ఉందని, అధ్వానంగా ఏర్పడిందని తప్పక త్వరలో పనులను ప్రారంభించి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామయువకులు ఎమ్మెలేకు రోడ్డు వేయాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎంపిటిసి విజయ, ఎంపిడివో నరేష్, ఎంపివో యాదగిరి, పీఆర్ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, వివిధ గ్రామాల నుంచి అన్ని పార్టీటీల సర్పంచులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గుండూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

జుక్కల్ : మండలంలోని గుండూర్ గ్రామములో సోమవారం ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావు స్థానిక సర్పంచ్ దేవిదాస్‌తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంబించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ నూతన భవనం వ్యయం రూ.9లక్షలు, పౌర సేవా కేంద్రం భవనం రూ.6లక్షలు, ప్రయాణ ప్రాంగణం రూ.6లక్షలు రూర్బన్ నిధులతో ప్రారంబించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిడివో నరేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేషనల్ హైవే వారి నగదు పురస్కారం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 2022-23లో 10వ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన శివప్రసాద్ 9.5, చందన 9.2 ఫలితాలు సాధించగా విద్యార్థులకు నేషనల్ హైవే వారు నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రంతో సత్కరించారు. సోమవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైవే పరిధిలో ఉన్న హైస్కూల్లోని సుమారు 54 మంది విద్యార్థినీ, విద్యార్థులకు హైవే అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దకొడప్‌గల్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడంతో వారికి నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం. చంద్రకాంత్, కిషన్, శశికాంత్, రాకేష్, ఫయాజ్, రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భవానిపేట్ యువకునికి స్టాఫ్‌నర్స్ ఉద్యోగం

నవతెలంగాణ-లింగంపేట్



స్వీట్లు తినిపించుకుంటున్న కుటుంబ సభ్యులు

మండలంలోని భవానిపేట గ్రామానికి చెందిన తెలుగు మంద్రు శ్రీధర్ యువకునికి స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. జిల్లా వైద్యాధికారి ఎంపికైనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. నిరుపేద కుటుంబం కూలి పని చేసుకుంటూ కష్టపడి తల్లిదండ్రులు కొడుకు చదువు కోసం పగలనకా రాత్రంతా కష్టపడి పని చేశారు. వచ్చిన కూలి డబ్బులతో కొడుకు చదువు కుటుంబ పోషణ చేశారు. కుమారునికి స్టాఫ్‌నర్స్ ఉద్యోగం ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు కిష్టవ్వ అంజయ్యలు సంతోషం వ్యక్తం చేశారు. కష్టానికి ఫలితం దక్కిందన్నారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సోమవారం భవానిపేట్‌లోని ఆయన నివాసానికి చేరుకొని స్టాఫ్‌నర్స్‌గా ఎంపికైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. బంధువులు మిత్రులు స్నేహితులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

బై నెంబర్‌తో అక్రమంగా భూ పట్ట

- చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మద్నూర్



వినతి పత్రం అందజేత

మద్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ శివారులో గల సర్వే నంబర్ 584లో విస్తీర్ణం మూడు ఎకరాల 11 గుంటలు ప్రభుత్వ ఇండ్ల స్థలాల భూమిగా రికార్డుల్లో ఉంది. ఈ భూమి ఒక వ్యక్తి ఆక్రమించుకోగా ఆ వ్యక్తితో సంబంధిత శాఖ రెవెన్యూ అధికారులు కుమ్మక్కై బైనంబర్ ఇస్తూ అక్రమార్కునికి అండగా నిలుస్తూ పట్టా చేసి ఇస్తున్నారని బీఎల్ఎఫ్ నాయకులు ఆరోపించారు. చర్యలు తీసుకోవాలని సోమవారం బహుజన్ లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జుక్కల్ ఇంచార్జ్ కర్రే వార్ నాగేష్ ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని పార్టీలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ షాపులో ఎరువులు, పురుగుల మందులు అమ్మకాలు జరిపిన రిజిస్టర్లను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ యజమానికి ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమేఅమ్మకాలు జరపాలని సూచించారు.

లింగంపేట ఎస్సైగా చైతన్య కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్సైగా చైతన్య కుమార్‌రెడ్డి బదిలీపై లింగంపేట్ పోలీస్ స్టేషన్ వస్తున్నట్లు ఉత్తర్వులు జారి అయ్యాయి. లింగంపేట ఎస్సైగా ప్రభాకర్ పనిచేస్తున్నారు. ఆయనను బదిలీ చేస్తూ ఉత్తర్వులు రావడంతో ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నటువంటి చైతన్య కుమార్‌రెడ్డికి లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా బదిలీపై రానున్నారు. అదేవిధంగా ఎల్లారెడ్డి ఎస్సై గణేష్ బదిలీపై వెళ్లనుండగా.. ఆయన స్థానంలో బొజ్జ.మహేష్ సిద్దిపేట రాజన్న జిల్లా నుంచి రానున్నారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య



పాఠశాలని పరిశీలిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందని రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ సోమవారం అన్నారు. మండలంలో ప్రభుత్వ బాలుర, బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఇంటర్మీడియట్లో ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, అశోక్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- డిఆర్డిఓ సాయన్న

నవతెలంగాణ-కామారెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న డిఆర్డివో

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అర్జీలు అందజేయగా, ఉన్నతాధికారులు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సాయన్న, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, సూపరింటెండెంట్ సాయి భుజంగరావు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో వాటిని పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ శాఖకు 38, ఉపాధి కల్పన కార్యాలయానికి 3, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఎస్సీ కార్యాలయలం 4, మున్సిపల్ కార్యాలయానికి 2, జిల్లా ఉపాధి కల్పన, గిరిజన సంక్షేమంకు 3 చొప్పున, గృహ నిర్మాణం, లీడ్ బ్యాంక్, పరిశ్రమల, ఎక్సైజ్, జిల్లా మహిళ, శిశు సంక్షేమం కోసం ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 68 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు భూమి తీసుకొని మరోచోట ఇస్తలే నాలుగేండ్లుగా తిరుగుతున్నా : ఒంటరిపల్లి తండావాసులు జగ్గారం సంగ్య



లింగంపేట్ మండలం కోయ గుండు తండా గ్రామపంచాయతీ, ఒంటరిపల్లి తండాకు చెందిన జగ్గారం సంగ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదును అందజేశారు. వారి సమస్యను వివరిస్తూ ఐదు సంవత్సరాల క్రితం కోయ గుండు గ్రామపంచాయతీకి పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికల కోసం స్థలం అవసరం కాగా, నినావత్ద్సాక్షి, నినావత్ అమ్మయాలకు చెందిన భూమి సర్వేనెంబర్ 420/1/2/1లో 20 గుంటలు, 420/3/1లో 20 గుంటల పట్టా భూమిని అందజేసినట్టు తెలిపారు. తమకు ముస్తాపూర్ శివారులోని హైవేకు అనుకొని రెండు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ఎకరం భూమిని ఇచ్చారని, ఆ భూమి ఇచ్చిన సమయంలో రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు ఇద్దరు దగ్గరుండి జాయింట్ సర్వే నిర్వహించి స్థలన్ని చూపెట్టారని, సంవత్సరం గడిచిన తర్వాత ఫారెస్ట్ అధికారులు వచ్చి ఈ భూమిని వదిలిపొమ్మని అక్కడి నుంచి వెళ్ల కొట్టారన్నారు. పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక పనులు పూర్తయ్యే వరకు ఏమీ అనలేదని అవి పూర్తి కాగానే మమ్ములను భూమిలో నుండి తరిమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు మా ట్రాక్టర్లను, జెసిబిలను సీజ్ చేస్తామని బెదిరిస్తున్నారని, రెవెన్యూ అధికారుల నుంచి మాకు ఇంకా ఎలాంటి ఉత్తర పద్ధతులను రాలేదని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసి స్థలంలోకి రాకుండా చేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పొలంలో ఎలాంటి పంటలు వేయడం లేదన్నారు. ఒక సంవత్సరం మాత్రమే తమ పంట వేసుకున్నట్లు వారు తెలిపారు.

సంవత్సరమైనా ఏలాంటి చర్యలు లేవు.. నా భూమి లోకి రానివ్వడం లేదు (సామానొల స్వామి మల్కాపూర్)



మా తండ్రి నా స్థలాన్ని సైదు గారి సిద్ధరామగౌడ్‌కు ఆ స్థలాన్ని అమ్మినాడో అమ్మలేదో మాకు తెలియదు అని బాధితుడు స్వామి పేర్కొంటున్నాడు. అతనికి భూమిని అమ్మిన విషయం మాకు తెలియదని చెప్పిన బలవంతంగా నాతో 31 గుంటల ఉన్న స్థలం నుంచి 23 గుంటల స్థలాన్ని అప్పటి సర్పంచ్‌తో కలిసి నన్ను భయభ్రాంతులకు గురి చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి స్థలంలోకి నన్ను రానివ్వకుండా ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే నువ్వు ఎక్కడికి వెళ్తావో వెళ్ళు చేసేదేం లేదని అంటున్నారు. భూమిని కొనేవారు సైతం తనను బెదిరిస్తున్నారు. 22వ సంవత్సరంలో జనవరి 19న ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేయగా వారు ఇక్కడి అధికారులకు సర్వే చేసి భూమిని కొలత చేసి వారి భూమి వారు చూపించాలని చెప్పినా ఇక్కడి అధికారులు మాత్రం ఆ రోజు వచ్చి తుతు మంత్రంగా సర్వే చేసి వెళ్లిపోయారని నా భూమి గురించి నేను అడిగితే నన్ను అధికారులు సైతం బెదిరిస్తున్నారు. గత సంవత్సరం మార్చిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశానని ఆయనప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. సర్వేయర్ తన భూమిని సర్వే చేశాడని అప్పటికి ఆ భూమిని నాకు చూపెట్టకుండా వెళ్ళిపోయాడు అన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఖయ్యూం, కరాటే పల్లవి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కోటగిరి, బిలోలి, సాలూర మండలాలకు చెందిన విద్యార్థులు ఆదివారం హైదరాబాద్ లోని సూర్య నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో తమ ప్రతిభ చూపారని కరాటే మాస్టర్ ఖయ్యూం, పల్లవి తెలిపారు. సోమవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారు విద్యార్థులను అభినందించి మాట్లాడారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో 17 మంది గోల్డ్ మెడల్స్, 10 మంది సిల్వర్ మెడల్ మిగత విద్యార్థులు కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న కరాటే మాస్టర్

టీఎస్ఆర్‌టిసి డిపో యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ రెడ్డిని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపోలో నెలకొన్న డ్యూటీలు, సమస్యల గురించి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అవుట్ గా ఉన్న డ్యూటీలను స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా మార్చమని కోరారు. ఈ విషయాన్ని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అధ్యక్షులు రవిచందర్ కార్యదర్శి రమేష్ డిసి గోపి గంగవ్వ లక్ష్మి పాల్గొన్నారు.


సన్మానిస్తున్న డిపో యూనియన్ సిబ్బంది

చైర్మన్ ఎన్నిక చేపట్టకపోతే

కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

- తప్పుడు రిపోర్టులు సృష్టిస్తున్న కలెక్టర్, ఆర్డీవోను సస్పెండ్ చేయాలి
- ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్లు



రిలే నిరాహారదీక్ష చేస్తున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్‌పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ప్రత్యేక అధికారి ఆర్డీవో వినోద్ కుమార్ పత్రికా ముఖంగా ప్రకటించిన ఇప్పటివరకు చైర్పర్సన్ ఎన్నిక జరపలేదని, దీంతో కలెక్టర్ కార్యాలయాన్ని సైతం ముట్టడిస్తామని పలువురు కౌన్సిలర్లు సోమవారం తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముస్లిం మైనారిటీ నాయకులు, మైనారిటీ కౌన్సిలర్లు టెంటు వేసి రిలే నిరాహారదీక్ష చేపట్టగా సోమవారం నాటికి రెండో రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెగ్గిన తీర్మానం ప్రొసీడింగ్స్ మినిట్స్ అదేరోజు కలెక్టరు కు పంపగా, కలెక్టరు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు పంపారని, దాదాపు 25 రోజులు గడుస్తున్నా ఇంతవరకు వైస్ చైర్మన్‌కు ఇంచార్జి ఇవ్వకుండా నూతన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించకుండా అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ నాయకుల వైఖరిని నిరసిస్తున్నట్టు తెలిపారు. ముస్లిం కమిటీ పెద్దలు దీక్షలో ఉన్నవారికి పూల దండలు వేసి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లి ం మైనారిటీ కౌన్సిలర్లు ఇంతియాజ్ హు స్సేన్, అబ్దుల్ రహమాన్, అతిఖ్ ఉద్దీన్, ఫయాజ్, మైనారిటీ నాయకులు తదితరు లు మాట్లాడుతూ ప్రజల విశ్వాసం, కౌన్సిలర్ల విశ్వాసం కోల్పోయిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్‌పై మున్సిపల్ నిబంధ నల ప్రకారం ప్రత్యేక మున్సిపల్ సమావే శంలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన తరువాత కూడా నిబంధనలను కాలరాయటానికి అధికార కాంగ్రెస్ వంచన చేరి కుటిల రాజకీయాలు చేస్తుంటే అవినీతి పరులకు వంతపాడుతూ అధికారాలను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వం ద్వారా ఫైలు తారుమారు చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్యని అన్నారు. ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా ఇంచార్జి చైర్మన్ గా నియమించకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని ముస్లిం మైనారిటీ వ్యతిరేక విధానాన్ని ముస్లిం మైనారిటీ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అవినీతిపరులతో కుమ్మక్కై, అవిశ్వాస తీర్మానం నెగ్గిన తరువాత ఇప్పుడు తప్పుడు రిపోర్టులు సృష్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కలెక్టర్, ఆర్డీవో వినోద్ కుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా అవినీతి పరులకు మద్దతు ఇవ్వకుండా వైస్ చైర్మన్ షేక్ మున్నా ఇంచార్జి చైర్మన్‌గా నియమించి నూతన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి దాదాపు 5000 మందితో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దోంచం ద గ్రామంలో రెండు గేదెలు మృత్యువాత చెందాయి. దోంచంద గ్రామానికి చెందిన రవిరేకుల శ్రీనివాస్, మేకల శరీన్‌కు చెందిన రెండు గేదెలు గోదావరి నదిలో మేతకు వెళ్ళి విద్యుత్ తగిలి మృతి చెందినట్లు యజమానులు తెలిపారు. ఒక్కో గేదె విలువ 50 వేలు ఉంటుందని,తమను ఆదుకోవాలని అన్నారు.



నాన్ టీచింగ్ వర్కర్స్ క్యాలెండరు ఆవిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నాన్‌టీచింగ్ వర్కర్స్‌తో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, తగిన వేతనాన్ని కల్పించాలని అన్నారు. విద్యార్థులకు వంటకాలు చేసి పెట్టినప్పటికీ పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు వేతనాలను లేబర్ యాక్ట్ ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఏం సుజాత, ఉపాధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి భారతి, సహాయ కార్యదర్శి లత, కోశాధికారి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించరా ?

- పల్లె దవాఖానాల్లో నిర్లక్ష్యంగా వైద్య సిబ్బంది విధులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం గ్రామీణ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పల్లె దవాఖానాలు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రోగులకు వైద్యం అందడం గగనమైంది. సమయపాలన పాటించ వలసిన వైద్య సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరించడంతో మధ్యాహ్నమే పల్లె దవాఖానాలకు తాళం దర్శనమిస్తుంది. బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో నూతనగా నిర్మించిన పల్లెదవాఖాన సోమవారం మధ్యాహ్నం 12.45 గంటలకే తాళం దర్శనమిచ్చింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంచాలి కాని వైద్య సిబ్బంది మధ్యాహ్నమే తాళం వేసి వెళ్లిపోయారు. ఈ విషయమై ఏఎన్ఎంను ఫోన్ లో సంప్రదించగా ఉదయం తెరిచామని సిబ్బంది ఏదైన పని ఉండి బయటకు వెళ్లారేమో అంటు సమాధానమిచ్చారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే తమ డ్యూటీ అని సమాధానం చెప్పడం గమనార్హం. హూన్స పల్లె దవాఖాన కేసు కోర్టులో ఉండడంతో లక్షలు పెట్టి నిర్మించిన ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. కొప్పర్గలో రాజకీయ కారణాలతో ఇంకా ప్రారంభోత్సవం చేయలేదు. అమ్దాపూర్ లో నామమాత్రంగా వైద్య సేవలందిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పల్లె దవాఖానలో వైద్యుల కొరత వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా రోగులకు వైద్య సేవలు అందడం గగనమైంది. అధికారులు ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



మిట్టమధ్యాహ్నమే మూసివేసిన దవాఖానా

ఎన్‌వైకే జిల్లా యువజన కార్యక్రమాల సలహా మండలి సభ్యులుగా అరవింద్ నియామకం



నవతెలంగాణ-బోధన్

నెహ్రూ యువకేం ద్రం నిజామాబాద్ జిల్లా యువజన కార్యక్రమాల సలహా మండలి సభ్యు లుగా బోధన్ పట్టణానికి చెందిన మీర్జాపురం అరవింద్ నియమితు లయ్యారు. ఈ సందర్భం గా అరవింద్ మాట్లాడుతూ జిల్లాలో యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని, క్రీడలు, సమాజ సేవలో యువత పాల్గొనే విదంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. నమ్మకంతో నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన కార్యక్రమాల సలహా మండలి సభ్యులుగా నియమించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్ కి, బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నందిగాంలో కార్మికులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నవీపేట్

కార్మిక శాఖ, సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మండలంలోని నందిగాం గ్రామంలో భవన నిర్మాణరంగ కార్మికులకు సోమవారం ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్మికుల సంక్షేమార్థం 16 రకాల వైద్య పరీక్షలను సుమారు వందకు పైగా కార్మికులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య కిషన్ రావు, ఎంపీటీసీ లలితా, సంజీవ్, కారడి విజయ్, గొల్ల సాయిలు, రమేష్, మహేష్, నాగారావు, సిఎస్సి హెల్త్ కేర్ సభ్యులు చందు, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు


మాట్లాడుతున్న వైద్యులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వైద్యులు అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తహీనతతో(అనీమియాతో) బాధపడుతున్న విద్యార్థులను గుర్తించేందుకు విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉన్నవారికి ఐరన్ మాత్రలు అందించారు. అనంతరం విద్యార్థినులకు వ్యక్తిగత శుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్ఓ సంధ్యారాణి, మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ, వైద్యులు రాజేశ్వర్, మారుతి గౌడ్, హెల్త్ అసిస్టెంట్ పండరీ, అరుణ్ గౌడ్, ఏఎన్ఎం కల్పన, ఆర్‌బిఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పెండింగ్ ఫైల్స్ లేకుండా చూడాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి
- నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

నియోజకవర్గంలో పథకాల అమలు తీరు, అభివృద్ధి పనుల పురోగతిపై బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సోమవారం నియోజకవర్గ అధికారులు ఆర్‌డీవో, డీఎల్‌పీవో, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలతో బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష చేశారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. పనులు ఆగకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులపై ఆరా తీశారు. నియోజకవర్గంలో మొత్తం 95000 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇందులో కొత్త రేషన్‌కార్డుల కోసం 20వేల మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. పాత రేషన్‌కార్డుల పేర్ల మార్పుల కోసం మరో నాలుగు వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. ఈ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేముల ప్రశాంత్‌రెడ్డి ధరణి అమలు తీరుపై చర్చించారు. క్లియర్‌గా ఉన్న టైటిళ్లను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో పెట్టొద్దని అన్నారు. కలెక్టర్ వద్ద కానీ, సీసీఎల్‌లో పెండింగ్‌లో ఉన్న క్లియర్ ఫైల్స్ విషయం తన దృష్టికి తీసుకురావాలని,వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

మండలాల వారీగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కొనసాగుతున్న ఉపాధి పనుల పురోగతిపై అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పనుల లక్ష్యాన్ని చేరుకుంటున్నామా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఉపాధి హామీ పనులు వేగవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఫైళ్ల పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయించుకోవాలని,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆ బాధ్యతను స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకోవాలని సూచించారు.

జిజిహెచ్ వైద్యులకు సన్మానం

- అరుదైన శస్త్ర చికిత్స చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ


వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహారాష్ట్రలోని ధర్మాబాద్ ప్రాంతానికి చెందిన 60 సంవత్సరాల వయసు గల ఇర్ఫాన్ బేగం అబ్దుల్లా అనే మహిళకు 9 రోజుల క్రితం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్‌లో నాన్ డీసెంట్ ఒజినల్ ఇస్ట్రెక్టమి అనే క్లిష్టమైన గర్భాశయ సంబంధిత శస్త్ర చికిత్సను కడుపుపై ఎటువంటి కోత లేకుండా ఒక ప్రత్యేకమైన విధానాన్ని అవలంభించి నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఆ సదరు వ్యక్తి సంపూర్ణంగా కోలుకుని కృతజ్ఞత భావంతో డాక్టర్ ప్రతిమ రాజ్-సూపరింటెండెంట్, డాక్టర్ అపర్ణ గైనకాలజీ వైద్యులు, ఇతర వైద్య సిబ్బందిని పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని, ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ ఉంటే మరింత ప్రజలకు మంచి చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాతకు సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం కోసం స్థానికులు చింతకింది ఉదయ్ కిరణ్ రెడ్డి తనవంతు సాయంగా రూ.50 వేల రూపాయలను సోమవారం క్రీడా నిర్మాణ భాద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని నిర్మాణ బాద్యులు, పలువురు క్రీడాకారులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం క్రీడా నిర్మాణ బాద్యులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి పలువురు ప్రముఖులు, దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు నునుగొండ అంజయ్య, పీడీ. రాజ్ కుమార్, గ్రామ పెద్దలు టి.సాయన్న, మోతే గంగారెడ్డి, నరేష్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జిపి ఇన్‌చార్జిలుగా హెచ్‌ఎంలను నియమించడం విరమించుకోవాలి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రామ పంచాయతీలకు ఇన్చార్జిలుగా (హెచ్ ఎం) ప్రధానోపాధ్యాయులను నియమించడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఇన్చార్జిలుగా ప్రధానోపాధ్యాయులకు కేటాయించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రాకు సోమవారం వినతిపత్రం అందిజేశారు. ఈ సందర్భంగా నిజామబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర అధ్యక్షులు ఎస్కే. అషర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇన్చార్జి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం పథకాలతో విద్య అందకుండా ఉందన్నారు. ఇటువంటి ఇన్చార్జి పాలన వ్యవస్థలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చదువు పూర్తిగా చెప్పలేక పోతున్నారన్నారు. అటు మధ్యాహ్న భోజన పథకానికి ఇన్చార్జిలుగా వ్యవహరిస్తూ, ఇటు విద్యార్థులకు బోధన అందించలేకపోతున్నారని అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన పథకానికి ప్రధానోపాధ్యాయులను ఇన్చార్జిగా తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఇన్చార్జి బాధ్యతలు కూడా ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం ద్వారా పూర్తిస్థాయిలో విద్యను విస్మరించడమేనని తెలిపారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారులను నియమించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని, అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో నగర నాయకులు సలీం, నాగేష్, నజీర్, మంగ, వర్ధన్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ముప్కాల్ కేజీబీవీ విద్యార్థినిల ప్రతిభ



ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులు

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 28న ఆదివారం రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ ప్రాంతంలో నిర్వహించిన మూడోవ నేషనల్ లెవెల్ కరాటే, కుంగూ ఫూ ఛాంపియన్ షిప్-2024 టోర్నమెంట్‌లో ముప్కాల్ కేజీబీవీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ఎస్వో ఆర్.వినోద మంగళవారం తెలిపారు. అండర్-12 కటాఫ్ విభాగంలో యం.మహేశ్వరి, ఆర్.హర్షవర్ధిని, జీ.రష్మిత, ఎస్.శృతి, కీర్తి, శాలిని గోల్డ్ మెడల్స్ సాధించారని అన్నారు. అలాగే అండర్-12 విభాగంలో ఎస్.శివనందిని, బి.అఖిల, ఎన్.దివ్యశ్రీ, సీహెచ్.అస్మిత, ఎస్.ఆరాధ్య, ఐ.మనస్విలు సిల్వర్ మెడల్స్‌ను సాధించారని అన్నారు. టి.రస్మిత యూ.వర్ష పీ. రజిని, ఎస్. శ్రీజ, బి.శ్రీనిత్యలు బ్రాంచ్ మెడల్స్ గెలుపొందినట్లు వివరాలను వెల్లడించారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్పును సైతం గెలుచుకున్నారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను టస్మా ఇండియా చీఫ్ సత్యశంకర్, సంతోష్ మాస్టర్, శ్రీకాంత్ మాస్టర్, టోర్నమెంట్ అర్గనేజర్ కె.రవి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం పాఠశాల ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ ఆర్.వినోద పాఠశాల పీఈటి.ప్రమీల క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో పీఈటి.ప్రమీల, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్నానాల నీటితొట్టి ప్రారంభం



నవతెలంగాణ-భీంగల్ రూరల్

జాగిర్యాల గ్రామంలోని వైకుంఠధామం వద్ద స్నానాల కోసం నీటితొట్టిని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మానస శ్రీనివాస్, ఎంపీటీసీ సుమలత రాజేశ్వర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఇందులో వార్డు సభ్యులు, మల్లూరి రాజేందర్, లక్ష్మీ రాజా గౌడ్, రజియామమ్మద్, భోజన్న, గడల ప్రసాద్, అనిల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్ జీపీలో వీడ్కోలు అభినందన సభ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. వీడ్కోలు అభినందన సభలో భాగంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మరల షికారి రమేష్ కుమార్ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పిటిసి మేక విజయ సంతోష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులకు మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అన్నం గంగామణి, పాలకవర్గ సభ్యులు గంగవ్వ, నాగమణి, మల్లెల రాణి, సగ్గు వెంకటి, ఈర్ల రంజిత్ కుమార్, గంగారెడ్డి, లసిం గారి రేఖ, జహీదా, ఇర్ఫాన, ఎండి సిరాజుద్దీన్, మంగల్ పాడు లక్ష్మణ్, సయ్యద్ సమీ, ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్, సూపరిండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాఘవేంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు కిషోర్, మేక సంతోష్, కోఆప్షన్ సభ్యులు పోశెట్టి, ఆర్మూర్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.


జీపీ పాలకవర్గం సభ్యులను సన్మానించిన జడ్పీటీసీ, ప్రజాతినిధులు

జీపీ సభ్యులకు సన్మానం


పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దండిగుట్ట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఇన్చార్జి గ్రామ కార్యదర్శి గిరి ఘనంగా సన్మానం చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి పాలకవర్గ సభ్యులకు పదవి పూర్తి అవ్వడంతో వారికి పంచాయతీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచి ముళ్లపూడి శ్రీదేవి కృష్ణారావు పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఇన్చార్జి గ్రామ కార్యదర్శి గిరి, కారోబార్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

హిట్, రన్ చట్టాన్ని రద్దు చేయాలి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

హిట్, రన్ చట్టాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో ఏఐటీయూసీలో చేరిన నిజామాబాద్ ఓల్డ్ బస్టాండ్ ఆటో, జీప్ డ్రైవర్ల అడ్డాలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ యాక్ట్‌లో తీసుకొస్తున్న సవరణలో భాగంగా హిట్, రన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు, ఓనర్లకు ఉరిబిగించే చట్టం అన్నారు. ఏకార్మికుడు కావాలని యాక్సిడెంట్ చేయరని, పొరపాటున ఎవరి వల్ల తప్పు జరిగినా వాహన డ్రైవర్‌ను బాధ్యుడిని చేస్తూ ఏడు సంవత్సరాల జైలు, 10 లక్షలు జరిమానా విధించడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిరోజు వాహనాల ద్వారా పెట్రోల్, డీజిల్, స్పేర్ పార్ట్స్ ద్వారా ఫైనల్ ద్వారా వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తూ వాహన డ్రైవర్ల క్షేమం కోసం నయా పైసా ఖర్చు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసిందని, వారిని రోడ్డున పడేసిందని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేస్తున్న ప్రభుత్వం ఆటో కార్మికులకు కూడా బీడీ వలె నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని, విచ్చలవిడి చలానాలు బందు చేయాలని కోరారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు, అధ్యక్షులు టీ. చక్రపాణి ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ, కార్యదర్శిఅజీజ్, నాయకులు మోహినిషా, ఎండి గౌస్, రమణయ్య ,ప్రవీణ్ ,మోహన్ సలీం బేగ్ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన సహకార సొసైటి డైరక్టర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డిచ్‌పల్లి సొసైటీ డైరక్టర్లు సతీష్ రెడ్డి, గంగారెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో కంచెట్టి గంగాదర్, పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, మధుసూదన్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు తహసిల్దార్‌ను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసీల్దార్‌గా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ద్వారా ప్రశంసా పత్రం అందుకున్న ఆలూర్ మండల తహశీల్దార్ ఎం. నరేష్‌ను వారి కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొంది కొత్త మండలానికి జిల్లా స్థాయిలో పేరు సంపాదించడం అభినందనీయం అని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రఫీక్ పాష, వెల్మ గంగారెడ్డి, లైన్ మెన్ శివ కుమార్, ఇస్సపల్లీ, రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

మాయమటలతో బురిడీ

- తులంన్నర బంగారంతో ఉడాయింపు
- లాటరీ తగిలిందని నమ్మించిన వ్యక్తి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన వోటర్ కార్ చైతన్య ఇంటికి ఒక గుర్తు తెలియని వ్యక్తి వెళ్లి ఫోన్‌లో లక్కీ లాటరీ తగిలిందని చెప్పి, అందులో స్కూటీ, ఫ్రిడ్జ్, బంగారంలలో ఏదో ఒకటి వస్తుందని తనను నమ్మించారు. చైతన్య వద్ద నుండి 1.5 తులాల విలువ గల రెండు బంగారు ఉంగరాలు, కమ్మలను షూరిటీగా చూపెడితే గిఫ్ట్ ఇస్తానని నమ్మించి తన వద్దనున్న బంగారాన్ని తీసుకొని పరారైనట్లు ఎస్సై మహేష్ తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఘనపూర్ గ్రామంలో చైతన్య నగర్ కాలానికి చెందిన ఓటర్ కర్ చైతన్య ఒక గుర్తు తెలియని వ్యక్తి పల్సర్ బైక్‌పై వచ్చి మీకు ఫోన్లో ఆఫర్ వచ్చింది ఒటిపి చెప్పమని అడిగారు. మాకు ఫోన్ లేదని, మీ దగ్గర బంగారం ఉంద అని అడుగగా ఉంది అని సమాధానం చెప్పింది. బంగారం తీసుకోని రా అన్న వెంటనే ఇంట్లో ఉన్న బంగారం తీసుకోని ఆయన బైక్‌పైన వెళ్ళింది. ఘనపూర్ రైల్వే గేట్ పడగానే రిటన్ తీసుకోని ఇస్లాంపుర దగ్గరికి తీసుకోని వచ్చి అక్కడ ఉన్న ఇల్లు మాదే అని చెప్పి లోపలికి వెళ్లి వచ్చి, బైక్‌పైన బంగారం తీసుకోని వెళ్ళిపోయాడు. తర్వాత ఆ ఇంటికి వెళ్లి అడగగానే ఎవరు రాలేదని చెప్పడంతో షాక్ కు గురైంది. తర్వాత కొద్దిసేపటికి చైతన్య మోసపోయానని తెలుసుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసును నమోదు చేసి విచారణ చేపడ్తున్నమని ఎస్సై మహేష్ తెలిపారు.

నిధులను దుర్వినియోగంచేస్తే చర్యలు

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- పంచాయతీ భవనాలు, పాఠశాల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మంజూరు చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించాలని, ఒకవేళ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన బోధన్ మండలంలోని సంగెం గ్రామంలో నూతన పంచాయతీ భవనం, బండారుపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవనం, పాఠశాల్దన,పు గదిని ప్రారంభిచి మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు వేయడం మానుకోవాలని, అట్టి నిధులను రైతులకు అవసరమైన పంట పొలాల రహదారి పనులకు వినియోగించాలని పంచాయతీరాజ్ ఏఈ సాయిలుకు సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయటానికి కొంత సమయం పడుతుందని ఓపిక పెట్టాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామాలలో ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పీటీసీ లక్ష్మీ, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీడీఓ పర్బన్న, నాయకులు బుద్దె రాజేశ్వర్, గంగాశంకర్, రమేష్ రెడ్డి సాయిలు, పంచాయతీ కార్యదర్శి గంగామణి తదితరులు పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌కు సన్మానం మరిచారు...

బండారు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేసిన అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని, ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పీటీసీ లక్ష్మీ, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఇతర నేతలను శాలువాలతో సన్మానించిన పలువురు నాయకులు అక్కడే ఉన్న దళిత సర్పంచ్ చంద్రకళను మాత్రం సన్మానించలేదు. గ్రామానికి ప్రథమ పౌరురాలయిన సర్పంచ్ ను ఒక చివరన కూర్చోబెట్టడం గమనార్హం.

ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన విద్య

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ఎస్సీ హాస్టల్, పలు అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఎస్సీ హాస్టల్లో కూలిపోయిన కూరగాయలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల్లో గత నాలుగు రోజుల నుండి గుడ్లు సరఫరా కాకపోవడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే గుడ్లను సరఫరా చేయాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నర్సింలు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం భవన నిర్మాణానికి ప్రజా విరాళాల సేకరణ



స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్న స్థానికులు

నవతెలంగాణ-భిక్కనూర్

ఢిల్లీలో నిర్మిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బిల్డింగ్ నిర్మాణానికి ప్రజా విరాళాల సేకరణ చేపడుతున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు తెలిపారు. సోమవారం భిక్కనూరు పట్టణంలో వ్యాపార సముదాయాల వద్ద విరాళాలు సేకరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ కర్షకులు, కార్మికుల సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. పోడు భూములు, ఇండ్ల స్థలాలు, సాగు భూముల కోసం, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన విరాళాలతోనే భవన నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సవ్వ, చంద్రకళ, అర్జున్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని గద్దె దించుతాం

- స్పష్టం చేసిన ఎంపిటిసిల

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న ఎంపీటీసీలు

డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమయ్యను త్వరలోనే గద్దె దింపుతామని మండలంలోని 13 మంది ఎంపీటీసీలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నడిపల్లి -2 ఎంపీటీసీ చిన్నోల్ల నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ మాట్లాడారు. అవిశ్వాస సమావేశంలో ఓటమి చవిచూస్తాననే భయంతోనే ఎంపీపీ ముందస్తుగా హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తీసుకుని వచ్చి సమావేశం జరగకుండా ఆపాడని విమర్శించారు. 13 మంది ఎంపీటీసీలు పార్టీలకతీతంగా ఎంపీపీని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి ఎంపీపీకి లేదన్నారు. ఎమ్మెల్యేపై చిల్లర రాజకీయాలు మానుకోవాలంటూ ఎంపీపీ మాట్లాడటం అవివేకమన్నారు. ఎంపీటీసీలు చేసిన పనులకు సంబంధించి ఫైళ్లపై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడంతోనే అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందన్నారు. వీలైనంత త్వరలో స్టే ఎత్తివేయించి అవిశ్వాసాన్ని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లు దండుగుల సాయిలు, ఉగ్గెర కృష్ణవేణి, పులి నర్సింగ్రావు, చాకటి రాజమణి, కుర్రి సవిత, దుంపాల సౌమ్య, గండోల్ల సుప్రియ, బాలగంగాదర్, పోతర్ల సుజాత, రాథోడ్ బిక్యా, సాంపల్లి గోదావరి, అప్పాల మంజుల తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

- వ్యతిరేకంగా చేతులెత్తిన 13మంది ఎంపీటీసీలు

నవతెలంబగాణ-డిచ్‌పల్లి

వైస్‌ఎంపీపీ కులాచారి శ్యాంరావుపై ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. సోమవారం డిచ్ పల్లి మండల పరిషత్ కార్యాలంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో అవిశ్వాస సమావేశం నిర్వహించారు. 17 మంది ఎంపీటీసీలకు గాను 13 మంది సమావేశానికి హాజరయ్యారు. కోరం ఉండటంతో ఆర్డీవో అవిశ్వాస బలపరీక్ష నిర్వహించారు. వైస్ ఎంపీపీ శ్యాంరావుకు వ్యతిరేకంగా 13 మంది ఎంపీటీసీలు చేతులు పైకెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో ప్రకటించారు. అనంతరం ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 8న ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ గద్దె భూమన్న, వైస్ ఎంపీపీ కులాచారి శ్యాంరావులపై వేర్వేరుగా అవిశ్వాస తీర్మానం అందజేసినట్లు తెలిపారు. వైస్‌ఎంపీపీపై అవిశ్వాస సమావేశాలకు సభ్యులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఎంపీపీ గద్దె భూమన్న సమావేశంపై హైకోర్టు స్టే తీసుకురావడంతో ఉదయం 10.30 గంటలకు జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. వైస్ ఎంపీపీపై అవిశ్వాస సమావేశాన్ని 11.30 గంటలకు కోరం ఉండటంతో నిర్వహించామన్నారు. ఇందులో మెజార్టీ ఎంపీటీసీలు అవిశ్వానికి అనుకూలంగా ఓటు వేశారని దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించా మన్నారు. ఈ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీటీసీ లు చిన్నోల్ల నర్సయ్య, దండుగుల సాయిలు, ఉగ్గెర కృష్ణవేణి, పులి నర్సింగ్రావు, చాకటి రాజమణి, కుర్రి సవిత, దుంపాల సౌమ్య, గండోల్ల సుప్రియ, బాలగంగాదర్, పోతర్ల సుజాత, రాథోడ్ బిక్యా, సాంపల్లి గోదావరి, అప్పాల మంజుల తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయండి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

పార్లమెంటు ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఈశ్వర్, న్యాయవాది పుప్పాల లింబాద్రి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సన్నాక సమావేశం మండలంలోని అర్గుల్ గ్రామంలో పార్లమెంటరీ కన్వీనర్ గైని గంగాధర్ అధ్యక్షతన సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాలలో నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసి ప్రజలకు తెలియచెప్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సిలిండర్ల ధరలు పెంచి సామాన్య ప్రజలపై అధిక భారం మోపిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేశాడని, ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పారని, ప్రతి పౌరుని అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని చెప్పి ఇప్పటిదాకా జమ చేయలేరని విమర్శించారు. సమావేశంలో నిజామాబాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పాండు శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ అరుణ జ్యోతి, నాయకులు రాజ్ కుమార్, బొల్లారం రాజన్న, సుధాకర్, భీమన్న, శ్రీధర్, మల్లేష్ యాదవ్, జఫర్, కిషోర్, రాంజీ ప్రవీణ్, రామకృష్ణ, శంకర్, నవీన్, సురేష్, ప్రభాకర్, బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ రవిపటేల్ బోరు తవ్వకం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాబోయేది ఎండకాలం కాబట్టి దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి రాకుండా జీపీ నిధులతో బోరు వేసినట్టు తెలిపారు. నీరు బాగా వచ్చాయని రెండున్నర ఇంచ్‌ల నీరు పడిందని హర్షం వ్యక్తం చేశారు. బోరు మోటారు బిగించనున్నట్టు తెలిపారు. సర్పంచ్ తో పాటు జీపీ పాలక వర్గం ఉన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం



మండలంలోని సర్పంచ్‌లను సన్మానించిన లాడేగాం సర్పంచ్ దంపతులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని 30 గ్రామాల సర్పంచ్‌లను లాడేగాం గ్రామంలో యువ నాయకుడు రాజశేఖర్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచులకు శాలువా కప్పి, గాంధీ టోపీలను ధరింపజేసి సన్మానించారు. రెండు రోజుల్లో పదవీ కాలం ముగియనుండటంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన తోటి లాడేగాం గ్రామ సర్పంచ్ అశ్విని రాజశేఖర్ పటేల్‌కు సన్మానితులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తేనేటి విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు , ఎంపిటిసిలు, మిత్రులు , శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ శివారులో మొరం అక్రమ తవ్వకాలపై కలెక్టర్‌కు గ్రామస్తులు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమంగా యథేచ్ఛగా సాగుతున్నట్టు తెలిపారు. అనుమతులు లేకుండా జగ్గాయకుంట ప్రభుత్వ భూమిలో ఇష్టారాజ్యంగా మొరం తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న మాఫియాకు అడ్డుకట్ట వేయాలని కోరారు. జేసీబీ, టిప్పర్లను సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్టు తెలిపారు

ప్రభుత్వ పాఠశాలకు కార్పెట్స్ వితరణ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో హరిజనవాడ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన లంబాడి స్వామి కార్పెట్‌ను వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు విద్యార్థులు క్రింద కూర్చోవడానికి గమనించి కార్పెట్‌ను వితరణ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం ప్రదీప్, బాబు, కిరణ్, ప్రేమ్ కుమార్, స్వామి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌కు హాజరైన జిల్లా అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నైపుణ్య అభివృద్ధి, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు అవగాహన సదస్సు హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుసూదన్, మెప్మా పీడి, శ్రీధర్ రెడ్డి, కోఆర్డినేటర్ దుర్గా రెడ్డి , రామారాయులు, నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం
- సంతకాల సేకరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కొత్త విధానాల పేరుతో పాత సంస్కృతికి స్వస్తి పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ తీరుని నిరసిస్తూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నేటితరం విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కొత్త విధానాలను అమలు చేయాల్సింది పోయి నూతన విద్యా విధానం పేరుతో అనాగరిక చర్యలను తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యా విధానాన్ని ఖండిస్తున్నామని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఎస్ పి అర్ కాలేజ్ వద్ద మండల కార్యదర్శి దినేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సంతకల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉండాలే తప్ప వాళ్ళ కాళ్ళకు సంకెళ్లుగా మారకూడదని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం అనాగరిక విధానాన్ని విద్యార్థులకు బోధించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని విరమించుకోని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని హెచ్చరించారు. బిజెపి కుట్ర పూరితంగా తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం మారే అవకాశం ఉందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అన్నారు. పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దినేష్,నాయకులు రాహుల్, సందీప్, సాయిరాజ్, క్రాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 30న జిల్లా జూనియర్ సాఫ్ట్ బాల్ బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ సోమవారం తెలిపారు. పట్టణంలోని బాలుర ఎంపిక సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో, బాలికల ఎంపిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల సుద్దపల్లి క్రీడామైదానంలో ఉదయం 9:00 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2006 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు.

ఎలక్ట్రానిక్ మీడియా మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి





డిచ్ పల్లి మండల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుని గా కొత్తూరు చిన్నయ్య (చిన్ను), ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఆఫ్సర్, గౌరవ అధ్యక్షునిగా బోట్ల గోవర్ధన్, ఉపాధ్యక్షునిగా నాయుడి ప్రభాకర్, కోశాధికారిగా సురేష్, లను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఎలక్ట్రానిక్ మీడియా కార్య నిర్వాహక వర్గం సభ్యులు, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్, సభ్యులుగా రామకృష్ణ, వంశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తూరు చిన్నయ్య(చిన్ను), ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అఫ్సర్ మాట్లాడుతూ సభ్యులందరు కలిసి తమను ఎన్నుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై పోరాడుతామని వారికి కష్టసుఖాలలో తోడుగా ఉంటామని తెలిపారు.

పోడు భూముల పట్టా పాస్ బుక్‌లు పంపిణీ

నవతెలంగాణ -బాల్కొండ

కమ్మర్‌పల్లిల్లి మండలం అమీర్ నగర్ గ్రామం డిసి తండా, బిల్యానాయక్ తాండలకు చెందిన 5 గురు లబ్దిదారులైన గిరిజనులకు 16 ఎకరాలకు చెందిన పోడు భూముల పట్టా పాస్ బుక్ లను సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు.

సమ్మెను జయప్రదం చేయండి :సీపీఐఎంఎల్

నవతెలంగాణ-ఆర్మూర్

నరేంద్ర మోడీ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఫిబ్రవరి 16న దేశవ్యాపిత సమ్మె గ్రామీణ బంద్ పిలుపును జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు తెలిపారు. పట్టణంలో (సైదాబాద్) కాలనీ ఐఎఫ్టియు ఆఫీసులో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మోడీ ఎన్నికల వాగ్దానాన్ని విస్మరించి, భారతదేశ లౌకికతత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను అమలు కోసం దొడ్డి దారిన ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తూ, కార్పొరేట్ అధిపతులు ఆదాని, అంబానీలకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని దాసు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, విద్యుత్ రంగ ప్రవేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, సమ్మెలో ప్రజలు పాల్గొనాలని దాసు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి సూర్య శివాజీ, ఎండి కాజా మొయినుద్దీన్, వి బాలయ్య, పి.మార్క్స్, అబ్దుల్, బి ప్రిన్స్ పాల్గొన్నారు.

3న జరిగే ప్రొటెస్టు మార్చ్‌ను విజయవంతం చేయండి

పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

నవతెలంగాణ- ఆర్మూర్

నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని ఫిబ్రవరి 3 న ఢిల్లీలో జరిగే ప్రొటెస్ట్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రదాన జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోడివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ(2020)లో ద్వారా విద్యార్థులకి ఐడియాలాజికల్ ఫ్రేమ్ వర్క్ దెబ్బతింటుందని , పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ విధానానికి అలవాటు పడలేక చదువులు మధ్యలో ఆపవేసే ప్రమాదం ఉందని అన్నారు. నాలుగు సంవత్సరాల డిగ్రీలో డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. దుర్మార్గమైన న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకంగా ఫిబ్రవరి 3 విద్యార్థులు, మేధావులు, టీచర్లు ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ప్రొటెస్టు మార్చ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పిడిఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్, నాయకులు వంశీ ,గంగాధర్,విట్టల్, రేఖ, గౌతమి, దేవిక, గణ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని స్కూల్ తండాకు చెందిన భూక్య తిరుపతి, మండల కేంద్రానికి చెందిన జి రాములు తమ ఫోన్‌లు పోయినట్టు ఫిర్యాదు చేయగా.. మరుసటి రోజు సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను ట్రాప్ చేసి రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నాగిరెడ్డిపేట్ ఎంవైఎఫ్ సభ్యులు సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి మంజూరైన నిధుల్లో మండల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ సాయిలుతోపాటు ఎం వై ఎఫ్ సభ్యులు ఇమామ్, లక్ష్మణ్, గులాం హుస్సేన్, విక్రమ్ తదితరులున్నారు.

షబ్బీర్‌అలీకి సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని సోమవారం మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి ప్రవీణ్, నాయకులు గజ్జల చిన్నరాజు, పెండ్యాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.